నమస్తే తెలంగాణ
మన పత్రిక మన ఆత్మ గౌరవం
November 27th, 2014 District Edn Pg No. 12

# చిన్నతనం నుంచే మానవతా విలువలు పెంపొందించాలి

## విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

గచ్చిబౌలి, నవంబర్ 26 (టీ మీడియా): చిన్నతనం నుంచే విద్యార్థులకు మానవతా విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ట్రిపుల్ ఐటీ)లో కమిషనరేట్ ఆఫ్ కొలిజియేట్ ఎడ్యుకేషన్ (సీసీఈ), ట్రిపుల్ ఐటీ హ్యూమన్ వాల్యూస్ సెల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'హ్యూమన్ వాల్యూస్ ఇన్ ఎడ్యుకేషన్' అనే అంశంపై ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మానవతా విలువలు పెంపొందించేలా విద్యార్థులకు బాల్యం నుంచే పాఠ్యాంశాలుగా బోధించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న వివిధ పాఠ్యాంశాలతోపాటు మానవతా విలువలతో కూడిన సిలబస్‌ను ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ కొలిజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శైలజా రామయ్య, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ నారాయణ, హ్యూమన్ వాల్యూ సెల్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ రామచంద్ర, 100 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

---

## మానవతా విలువలతో

సాక్షి
November 27th 2014, Pg No. 7

# ఉత్తమ సమాజ నిర్మాణం



### తెలంగాణా రాష్ట్ర విద్యాశాఖామంత్రి జగదీశ్వర్‌రెడ్డి



ట్రిపుల్ ఐటీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యా శాఖా మంత్రి జి.జగదీశ్వర్‌రెడ్డి

రాయదుర్గం:

మానవ విలువల అంశాన్ని విద్యలో అంతర్భాగం చేస్తే ఉత్తమ సమాజాన్ని నిర్మించుకోవచ్చని తెలంగాణా రాష్ట్ర విద్యాశాఖామంత్రి జి.జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో 'ఉన్నత విద్యాలయాల్లో మానవతా విలువలు' అనే అంశంపై తెలంగాణా రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో ఒక రోజు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విదేశీ సంస్కృతులను అలవర్చుకోవడం ఫ్యాషన్‌గా మారిందని, దీంతో మానవతా విలువలు పతనమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో సంస్కరణలు చేపట్టే ఆలోచన ఉందని, ఉపాధికి తోడ్పడే కోర్సులను రూపొందిస్తే ఉత్తమ మానవ వనరులను తయారు చేసుకోవచ్చనే లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య విధానాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తామని, వాటిలో మానవతా విలువల కోర్సుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

**త్వరలో తెలంగాణ వ్యాప్తంగా...**

మానవతావిలువలకు సంబంధించిన కోర్సును పెద్ద ఎత్తున తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 126 ప్రభుత్వ, 69 అన్ ఎయిడెడ్, 300 ప్రైవేటు కళాశాలలు, 13 యూనివర్సిటీల్లో ఈ కోర్సును అమలు చేస్తున్నారని, వెయ్యికి పైగా అధ్యాపకులు బోధిస్తుండగా 1.60 లక్షల మంది విద్యార్థులు ఈ కోర్సును అభ్యసిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శైలజా రామయ్యర్, ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జే.నారాయణన్, ట్రిపుల్ ఐటీ హ్యూమన్ వ్యాల్యూస్ సెల్ ప్రొఫెసర్ ఆర్ ప్రదీప్ కుమార్, కోర్సు కోఆర్డినేటర్ బి.కనకాచారి, దీప్తి శర్మ, తెలంగాణా రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

---

ఆంధ్రజ్యోతి
Pg No. 8
8 గురువారం 27, నవంబర్ 2014 హైదరాబాద్

# ఉన్నత విద్యలో పాఠ్యాంశంగా మానవ విలువలు

## విద్యాశాఖమంత్రి జగదీశ్వర్‌రెడ్డి



సదస్సులో ప్రసంగిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**గచ్చిబౌలి:** మానవ సంబంధాల్లో భారత దేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని, యువతను దేశ సంస్కృతి, సంప్రదాయాల వైపు మరలాల్సిన అవసరం ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో హ్యూమన్ వాల్యూస్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్స్ వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించారు. సీసీ తెలంగాణ గవర్నమెంట్ ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశం అనేక శతాబ్దాలుగా పరాయి పాలనలో కొనసాగినా సంస్కృతీ, సంప్రదాయాలను విడనాడలేదన్నారు. అందుకు కుటుంబ వ్యవస్థ, ఉమ్మడి కుటుంబం కారణమన్నారు. నేడు ప్రపంచీకరణతో అభివృద్ధి జరుగుతున్నా పాశ్చాత్య సంస్కృతికి యువత ఎక్కువ ఆకర్షితులవుతున్నారన్నారు. భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలు, కట్టుబాట్లు గురించి యువతకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలు, పాలిటెక్నికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒక పాఠ్యాంశంగా హ్యూమన్ వాల్యూస్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ డైరెక్టర్ పి.జె. నారాయణ, హ్యూమన్‌వాల్యూస్ సెల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్.ప్రదీప్‌కుమార్, హయర్ ఎడ్యుకేషన్ కమిషనర్ శైలజ రామయ్య, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

---

EENADU 27 November 2014

# విలువలతో కూడిన విద్య వసరం

గచ్చిబౌలి: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం గచ్చిబౌలిలోని ట్రిపుట్‌ఐటీ హైదరాబాద్‌లో 'ఉన్నత విద్యలో మానవత విలువలు' అంశంపై కళాశాలల ప్రిన్సిపాళ్లకు కార్యశాల నిర్వహించారు. కార్యక్రమానికి జగదీష్‌రెడ్డి, సీసీఈ కమిషనర్ శైలజారామయ్య తదితరులు హాజరయ్యారు